

అక్షరార్చన
AKSHARARCHANA

## 2.మాయాకంబళి – పాఠ్య ప్రణాళిక



N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

పాఠంపేరు: మాయాకంబళి (జానపద కథ)

తరగతి: 7 వ

ఉపాధ్యాయుని పేరు: ఎన్.పార్థ సారథి. పాఠశాల సహాయకులు(తెలుగు)

కాలాంశాల సంఖ్య: 15

***సాధించాల్సిన సామర్ధ్యాలు:-***

అ) అవగాహన – ప్రతిస్పందన

I. వినడం-మాట్లాడడం: పాఠ్యాంశంలోని కథను అర్థవంతంగా చదివించి, కథను సొంతమాటల్లో చెప్పించడం.మాతృభాషలో నే ఎక్కువగా మాట్లాడించడం.

II.చదవడం-అవగాహన చేసుకోవడం: పాఠంలోని జానపదకథను మరియూ అపరిచిత గద్యాన్ని సమగ్రంగా చదివి అర్థం చేసుకొని, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు చెప్పగలగడం,రాయగలగడం. జానపద కథ అంటే ఏమిటో తెలుసుకోవడం.

ఆ) వ్యక్తీకరణ – సృజనాత్మకత

III.స్వీయరచన: పాఠ్యాంశాన్ని అవగాహన చేసికొని, ప్రశ్నలకు ఉచితరీతిన సమాధానాలు సొంతంగా రాయగలగడం.

IV. సృజనాత్మకత: ఊహాశక్తితో కథను తయారుచేయగలగడం.

ఇ) భాషాంశాలు

V. పదజాలం: అర్థాలు,సొంతవాక్యాలు,పర్యాయపదాలు,ప్రకృతి-వికృతులను తెలుసుకొని రాయగల్గడం, పాఠ్యభాగంలో ఇచ్చిన కచిక పదాల నియోజనాలను పూర్తిచేయడం.

VI.వ్యాకరణాంశాలు: కర్త గురించి తెలుసుకోవడం, ఉత్వసంధి గురించి తెలుసుకొని నియోజనాలు పూరించుట, భాషాభాగాలు నియోజనాలు పూరించుట. గ్రంథాలయంలో చదివిన కథలను గురించి పట్టిక వ్రాయుట.

VII.నీతిపద్యం: నీతి పద్యాన్ని చదివి నీతిని గ్రహించి వివరాలు తెల్పడం.

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

అసాధారణ శక్తుల వలన మంచి కంటే చెడు జరగడానికి అవకాశాలు ఎక్కువ ఉంటాయి.మహిమాన్విత వస్తువులు మనిషి పాప కార్యాలకు, నీతి బాహ్యమైన పనులకు పురికొల్పుతుందని తెలియజేస్తూ అద్భుతం,ఆశ్చర్యం,ఆనందం,ఊహాశక్తిని కలిగిస్తూ మన ప్రవర్తనలో మార్పుని తెచ్చే జానపద కథలను రచయిత మన ద్వారా విద్యార్థులకు తెలియజేయడం ఈ పాఠ్యాంశ ఉద్దేశ్యం.

అ) ప్రక్రియ : జానపద కథ * భయానకం సుఖతరం కరుణోరసః అద్భుతాన్తే సుక్లుప్తార్థనో దాత్తాసా కథానికా" అని అగ్నిపురాణం చెప్తుంది.

కథానిక సంపూర్ణము,దోషరహితమైన సాహిత్య ప్రక్రియ. పాత్ర పోషణ, వాస్తవికత, నిర్భకత,సమగ్రత,సంక్షిప్తత, ఏకాగ్రత దీని లక్షణం.

కథ – కథానిక ఈ రెండు ఒకటే . జానపదులచే చెప్పబడి కథా రూపంలో రాస్తే అది జానపద కథ అవుతుంది.

ఆ) ఆధారం : శ్రీ కలవకొలను సదానంద గారి 'మాయాకంబళి ' సంపుటం

ఇ) ప్రత్యేకత; అసాధారణ శక్తుల వల్ల కలిగే అనార్థాలను తెలుసుకొంటారు. ఏ వస్తువును ఎలా ఉపయోగించాలో అలా ఉపయోగించాలి. అత్యాశకు పోయి అనార్థాలను పొంది ఆపదలు పాలుకాకూడదు. వస్తువు తయారీ ఉద్దేశ్యాన్నితెలుసుకొని ఉపయోగించాలి.

ఈ) సాధించే సామర్థ్యాలు: 1. పాఠ్యాంశాన్ని చదివి అర్థం చేసికొని సొంతమాటల్లో చెప్పించడం..

2. అసాధారణ శక్తుల వలన మంచి కంటే చెడు జరగడానికి అవకాశాలు ఎక్కువ ఉంటాయి అనే విషయాన్ని తెలుసుకుంటారు.

3. ప్రజల సుఖసంతోషాల కోసం పరిజ్ఞానాన్ని వాడాలని, అసాధారణ శక్తుల వలన జరగబోయే ఆపదలకు ముందుగానే ఊహించి తగిన ముందు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రహిస్తారు.

4. కర్త గురించి తెలుసుకోవడం, ఉత్వసంధి గురించి తెలుసుకొని నియోజనాలు పూరించుట, భాషాభాగాలు నియోజనాలు పూరించుట. గ్రంథాలయంలో చదివిన కథలను గురించి పట్టిక వ్రాయుట.



ఉ). పరిశీలనా గ్రంథాలు: శ్రీ కలవకొలను సదానంద గారి 'మాయాకంబళి ' సంపుటం,తెలుగు బాట-7, తెలుగునిఘంటువు, పెద్ద బాలశిక్ష.

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

# మొదటి సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 1 వ పీరియడ్ | **వినడం – ఆలోచించి మాట్లాడడం**<br><br>శీర్షికా ప్రకటనం<br><br>పాఠ్యభాగ వివరాలు | **1. ఉపోద్ఘాతం-పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>i) ఉన్ముఖీకరణ – చిత్రం గురించి మాట్లాడడం<br>తరగతి కృత్యంగా చర్చను నిర్వహిస్తాను.<br>అసాధారణ శక్తుల వలన మంచి కంటే చెడు జరగడానికి ఎక్కువ అవకాశాలు ఎక్కువ ఉంటాయి.మహిమాన్విత వస్తువులు మనిషి పాప కార్యాలకు, నీతి బాహ్యమైన పనులకు పురికొల్పుతుందని తెలిపే జానపద కథను తెలుసుకుందాం! *శీర్షికా ప్రకటనం నల్లబల్ల పైగావిస్తాను*<br>**2. బోధన,చర్చ - అవగాహన**<br>* ఉద్దేశ్యం పిల్లలచే చదివించి చర్చను నిర్వహిస్తాను.<br>*జానపద కథ ప్రక్రియను పరిచయం చేస్తాను.* పాఠ్యభాగ వివరాలను కూడా పిల్లలచే చదివించి చర్చను నిర్వహిస్తాను. | <br>**మాయా కంబళి**<br><br>**జానపద కథ –ప్రక్రియ**<br>1.చెప్పదగిన అంశాన్ని క్లుప్తంగా చెప్పడం.<br>2.సూటిగా చెప్పడం.<br>3.ఏదైనా సందేశాన్ని ఇవ్వగలగడం.<br>4. అంశం వాస్తవానికి దగ్గరగా ఉండాలి.<br>5.పాత్రలు కథకు తగిన రీతిగా ఉండాలి.<br>6. భాష సరళంగా ఉండాలి.<br>7. జనపదానికి సంబంధించిన అంశమై ఉండాలి. | 1. చిత్రం ద్వారా మీరేమి గమనించారో చెప్పండి.<br>2.మీరు చదివిన కథల పుస్తకాల పేర్లు తెల్పండి.<br>3.కథల పుస్తకాలను చదవడం మీకు ఇష్టమా ? ఎందుకు?<br><br>**ఇంటి పని .**<br>1.జానపద కథ అంటే ఏమిటి?<br>2.మీకు తెలిసిన జానపద కథను రాయండి.<br><br>-prepared by N.పార్థ సారథి. S.A (TEL)<br>9866647047 |

## రెండవ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 2 వ పీరియడ్ | పాఠం చిత్రాల పరిశీలన – విషయాన్ని ఊహించి చెప్పడం. | **1. ఉపోద్ఘాతం**<br>**పలకరింపు:**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>**పునశ్చరణ:** ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను.<br>i) చిత్రాల గురించి మాట్లాడడం<br>పాఠం లోని చిత్రాలను పరిశీలింపజేస్తాను. విషయాన్ని ఊహించి చెప్పమంటాను<br>తరగతి కృత్యంగా ఒక్కొక్క విద్యార్థిచే మాట్లాడిస్తాను.<br>* పాఠ్యభాగ వివరాలను కూడా పిల్లలచే చదివించి చర్చను నిర్వహిస్తాను. | **మొదటి చిత్రం**<br><br>**రెండవ చిత్రం**<br> | 1. మొదటి చిత్రంలో ఎవరెవరు ఉన్నారు?<br>2. చిత్రంలోఎవరెవరు ఏమిచేస్తున్నారు?<br>3. రెండవ చిత్రంలో ఏమి జరుగుతుంది?<br>4. చిత్రాలను చూసి కథను ఊహించి చెప్పండి<br><br>**ఇంటి పని .**<br>1.మీకు తెలిసిన ఏదైనా అద్భుత వస్తువు గురించి రాయండి.<br>2.మీ గ్రామంలో ఎవరైనా చెప్పిన అద్భుత వస్తువు గురించి రాయండి . |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

## మూడవ సోపానము

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసన్వ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 3 వ పీరియడ్ | ✱ పాఠ్యాంశం<br><br>పూర్వం హిమాలయ పర్వతాల్లో ......... వాళ్ళు కూడా బిచ్చగాడి కంబళి గురించే మాట్లాడుకున్నారు<br>(పేజీ నెం: 13.పేరా:1-5) | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను.<br>పాఠ్యాంశ బోధన – చర్చ - వివరణ<br>**2. పాఠ్యాంశబోధన,చర్చ -అవగాహన**<br>* పిల్లలచే బాహ్య పఠనం నిర్వహిస్తాను.<br>* ఆదర్శపఠనం –పాఠ్యభాగంలోని కథను కొంతభాగాన్ని పఠనం గావిస్తాను.<br>*పిల్లలచే మౌన పఠనం చేయిస్తాను. తెలియని పదాలు,వాక్యాల కింద గీతలుగీయిస్తాను.<br>*అర్థ సంగ్రహణం చేయిస్తూ పాఠ్య భాగాలను వివరిస్తాను.<br>*ఆలోచింపజేసే అనుసంధాన ప్రశ్నల ద్వారా పూర్తి తరగతి కృత్యాన్ని చర్చను నిర్వహిస్తాను. | పాఠ్యపుస్తకం,నల్లబల్ల,నోటుపుస్తకం,<br><br>**శోభావతి నగర పరిస్థితులు ఏమిటి?**<br>జ) శోభావతి నగర రాజు చండీదత్తుడు. నగరంలో దొంగతనాలు, అవినీతి,స్పర్ధలు ఎక్కువగా ఉన్నాయి. రాజు ఎంత ప్రయత్నించినా అదుపుచేయలేని పరిస్థితి.<br>**కంబళి మహత్తు ఏమిటి?**<br>జ) కంబళి కప్పుకున్నవారు ఏవరికీ కనిపించరు.<br>అర్థాలు<br>అదృశ్యకరణి = కంటికి కనిపించకుండా చేయునది<br>ప్రమాదము = ఆపద<br>మసలుట = కదలాడుట,తిరుగుట | 1 ఆత్మానందుడు ఎక్కడ ఉండే వారు?<br>హిమాలయ పర్వతాలలో<br>2. ఆత్మానందుడు మాయా కంబళి ఎందుకు తయారు చేసుకున్నాడు ?<br>చుట్టుప్రక్కలవాళ్లు తమ సమస్యలు తీర్చమని వచ్చి తన ఏకాగ్రత చెడగొడుతున్నందుకు.<br>అర్థాలు<br>1.శిల = రాయి<br>2.దుస్తులు = బట్టలు<br>కంబళి =గొంగళి (సొంత వాక్యం వ్రాయండి)<br>*గొర్రె వెంట్రుకలతో తయారు చేసిన కంబళి చలికాలంలో రక్షణగా ఉంటుంది.<br>**ఇంటి పని:**<br>1.చిల్లర వ్యాపారికి మాయా కంబళి ఎలా దొరికింది.?<br>2.బిచ్చగాడు తనకు ఎందుకు భద్రత లేదనుకున్నాడు? |

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 4 వ<br>పీరియడ్ | * పాఠ్యాంశం<br><br>ఆ రాత్రి అంతా వాడు ఆలోచించి ....మనసుకు కొంత ప్రశాంతత చేకూరింది.<br><br>(పేజీ నెం: 13 & 14 . పేరా:5-9) | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను.<br>**2. పాఠ్యాంశబోధన,చర్చ -అవగాహన**<br>* పిల్లలచే బాహ్య పఠనం నిర్వహిస్తాను.<br>* ఆదర్శపఠనం –పాఠ్యభాగంలోని కథను కొంతభాగాన్ని పఠనం గావిస్తాను.<br>*పిల్లలచే మౌన పఠనం చేయిస్తాను. తెలియని పదాలు,వాక్యాల కింద గీతలుగీయిస్తాను.<br>*అర్థ సంగ్రహణం చేయిస్తూ పాఠ్య భాగాలను వివరిస్తాను.<br>*ఆలోచింపజేసే అనుసంధాన ప్రశ్నల ద్వారా పూర్తి తరగతి కృత్యాన్ని చర్చను నిర్వహిస్తాను. | పాఠ్యపుస్తకం,నల్లబల్ల,నోటుపుస్తకం<br><br>చండిదత్తుడు<br><br>ఆత్మానందుడు<br><br>బిచ్చగాడు<br><br>మాయా కంబళి | 1 బిచ్చగాడు కంబళిని రాజుకు ఎందుకు ఇవ్వాలనుకున్నాడు?<br>జ.)మహిమగల కంబళి కోసం దొంగలు, దోపిడిదారులు గొప్పవారు కోరుకుని వారి స్వార్ధాలను నెరవేర్చుకోవడానికి తనకు భద్రత లేకుండా చేస్తున్నారని.<br>2. మాయా కంబళి కావాలని రాజు ఎందుకు కోరుకున్నాడు?<br>జ.) దొంగల ముఠాలను, అవినీతి పరులను శిక్షించాడానికి.<br><br>**ఇంటి పని:**<br>1.ఆత్మానందుడు మాయా కంబళి రాజుకు ఎందుకు ఇవ్వనన్నాడు ?<br>జ.) ......................<br>2. అసాధారణ శక్తులవలన ఏమి కలుగుతుందన్నాడు?<br>జ.) ........................<br>3.మాయా కంబళి మీ దగ్గర ఉంటే ఏమి చేస్తారు?<br>జ.)............................. |

-prepared by N.పార్థ సారధి. S.A (TEL) 9866647047

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 5 వ<br>పీరియడ్ | ఒకనాడు రాజు సభామందిరంలో ............... నవ్వుతూ దానిని తీసుకున్నాడు.<br>(పేజీ నెం:14 & 15.పేరా:10-15) | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* * ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను.<br>**2. పాఠ్యాంశబోధన,చర్చ -అవగాహన**<br>* పిల్లలచే బాహ్య పఠనం నిర్వహిస్తాను.<br>* ఆదర్శపఠనం –పాఠ్యభాగంలోని కథను కొంతభాగాన్ని పఠనం గావిస్తాను.<br>*పిల్లలచే మౌన పఠనం చేయిస్తాను. తెలియని పదాలు,వాక్యాల కింద గీతలుగీయిస్తాను.<br>*అర్థ సంగ్రహణం చేయిస్తూ పాఠ్య భాగాలను వివరిస్తాను.<br>*ఆలోచింపజేసే అనుసంధాన ప్రశ్నల ద్వారా పూర్తి తరగతి కృత్యాన్ని చర్చను నిర్వహిస్తాను. | పాఠ్యపుస్తకం,నల్లబల్ల,నోటుపుస్తకం<br><br>పూర్వం = మునుపు, గతం<br>పూర్వం x అపూర్వం<br><br>పాపం = దోషము, దురితము<br>పాపము x పుణ్యం<br><br>శాంతి = ప్రశాంతి, శాంతము<br>శాంతి x అశాంతి<br><br>నవ్వు = హాసము,హసనము<br>నవ్వు x ఏడ్పు | 1. భటులు ఎవరిని బంధించారు?<br>జ) చంచలను.<br>2.విక్రముడు ఏమి కావాలనుకున్నాడు?<br>జ) తాను రాజు కావాలని<br>2.చివరకు చండీదత్తుడు ఏమి చేశాడు ?<br>జ) కంబళిని ఆత్మానందుడికి ఇచ్చేశాడు<br><br>**ఇంటి పని:**<br>1. మాయాకంబళి లాంటి వస్తువులను మీరు నమ్ముతారా? మీ అభిప్రాయాలు తెల్పండి.<br>జ)............................... |

# 4వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 6 వ పీరియడ్ | రచయిత పరిచయం | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను.<br>* బొమ్మల ఆధారంగా రచయితఎవరో గుర్తించి చెప్పమంటాను<br>రచయిత పరిచయం-చదివించుట - వివరణ<br>* పిల్లలచే బాహ్య పఠనం నిర్వహిస్తాను.<br>* ఆదర్శపఠనం –పాఠ్యభాగంలోని రచయిత పరిచయాన్ని పఠనం గావిస్తాను.<br>*పిల్లలచే మౌన పఠనం చేయిస్తాను<br>*అర్థ సంగ్రహణం చేయిస్తూ రచయిత గురించి వివరిస్తాను.<br>*ఆలోచింపజేసే అనుసంధాన ప్రశ్నల ద్వారా పూర్తి తరగతి కృత్యాన్ని చర్చను నిర్వహిస్తాను. | పాఠ్యపుస్తకం,నల్లబల్ల,నోటుపుస్తకం,చార్టు<br><br>రచయిత పేరు; కాలువకొలను సదానంద<br>కాలం; 22.02.1939 – 25.08.2020<br>రచనలు: శివానందలహరి, విందు భోజనము, చల్లని తల్లి, నీటి కథామంజరి, తుస్సన్నమహిమలు, పరాగభూమి,200 కథలు,100 పైగా గేయాలు మొ.వి.<br>బహుమతులు: ఆంధ్రసాహిత్య అకాడమీ, కేంద్ర సాహిత్య అకాడమీ, బాలసాహితీ అవార్డులు. | 1. కాలువకొలను సదానంద రచనలు పేర్లు తెల్పండి?<br>జ). శివానందలహరి, విందు భోజనము, చల్లని తల్లి, నీటి కథామంజరి, తుస్సన్నమహిమలు, పరాగభూమి, 200 కథలు, 100 పైగా గేయాలు మొ.వి.<br>2 .సదానంద వారి ఏ రచనకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు వచ్చింది?<br>జ) అడవి తల్లి పిల్లలు<br><br>**ఇంటి పని:**<br>రచయిత వివరాలు తెల్పుతు ఒక చార్టును తయారుచేయుము. |

# 5 వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 7వ పీరియడ్ | ఉక్తలేఖనం | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను.<br>ఉక్తలేఖనం<br>* పిల్లలచే ఉక్తలేఖనం నోటుపుస్తకాలలో రాయిస్తాను..<br>* ఉక్తలేఖనంలో ఉచ్చారణ స్పష్టంగా ఉండేవిధంగా జాగ్రత్తలు వహిస్తాను.<br>*ఒకరినొకరు చూచి రాయకుండా జాగ్రత్తలు పాటిస్తాను<br>*వినికిడి,దృష్టి లోపం ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తాను.<br>*ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులకై ప్రత్యేక వ్యూహాలను అమలుచేస్తాను.<br>* కార్యక్రమ అనంతరం ఇచ్చిన ఉక్తలేఖన పదాలను నల్లబల్లపై రాసి వారి నోటు పుస్తకాలను సరిదిద్దుతాను.<br>* తప్పుగా రాసిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి ఉంచి వారిచేత ఆ పదాలను సాధన చేయిస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br><br> | మహాత్తు – రాజ్యశ్రేయస్సు – ఆశ్చర్యచకితుడు– శయానాగారం – ప్రలోభపెట్టడం – అదృశ్యకరణి - మొ.వి.<br><br>**ఇంటి పని:**<br>* తప్పుగా రాసిన పదాలను సరిచేసి రాసి మరలా దోషాలు లేకుండా రాయుటకు సాధన చేయండి.<br>పదాలకు అర్థాలను తెలుసుకొని సొంతవాక్యాలను రాయండి. |

# 6 వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసన్యూహాలు - అనుభవాలు | సామగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 8 వ పీరియడ్ | అవగాహన – ప్రతిస్పందన | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను.<br>**సామర్థ్యాల సాధన – అవగాహన – ప్రతిస్పందన**<br>1.పాఠ్యాంశ సంబధిత ప్రశ్నలను అడగడం ద్వారా పాఠం అవగాహనను తెలుసుకొనేందుకు ప్రశ్నిస్తాను.<br>2.పాఠం ఆధారంగా ప్రశ్నలను అడిగి తగిన జవాబులను మాట్లాడిస్తూ రాయిస్తాను.<br>3.తరగతి కృత్యంగా చర్చ జరిపిస్తాను.<br>4.విద్యార్థులు చెప్పిన సమాధానాలను క్రోడీకరించడం<br>5కొన్ని ఊహాజనిత ప్రశ్నలకు జవాబులు రాయిస్తాను.<br>6.గద్యాన్ని చదివించి ప్రశ్నలకు జవాబులు రాయిస్తాను | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br><br>సెల్ ఫోన్<br>1. సెల్ ఫోన్ అనగా దూరవాణి<br>2. దీని ద్వారా బంధువులు,మిత్రులతో సంభాషించ వచ్చు,చూడవచ్చు, క్షేమసమాచారాలనుతెల్సుకోవచ్చు<br>3. అంతర్జాలంలో మనకు తెలియని విషయాలను శోధించి తెలుసుకోవచ్చు.<br>4. మనం చూడలేని ఎన్నో ప్రదేశాలను చూడవచ్చు, విజ్ఞాన్ని పొందవచ్చు.<br>5.దీనిలో మంచితోపాటు చెడు కూడాఉంది.అనవసర విషయాలను తెలుసుకోవడం,పంచుకోవడం చేయరాదు.<br>6. సెల్ఫీలు దిగడం, ఆన్లైన్ గేములు ఆడడం వంటి పనుల వలన సమయం,ధనం వృధా అవుతాయి. | 1.మాయాకంబళి వలె మానవ జీవితంలో సెల్ ఫోన్ సమయం, సంపద, మాటలు వంటివి విలువైనవే. వీటిని గురించి సొంతమాటల్లో చెప్పండి<br>2.మాయాకంబళి మీకు లభిస్తే ఏవిధంగా ఉపయోగిస్తారో చెప్పండి?<br>3.కథను సొంతమాటల్లో చెప్పండి?<br>**క్రింది గద్యాన్ని చదివి ప్రశ్నలకు జవాబులు రాయండి**<br>*ప్రతి ఇంట్లో………… గిడుగు రామ్మూర్తి గారన్నారు*<br>**అపరిచిత గద్యంపై ప్రశ్నలు**<br>1.ప్రతి ఇంట్లో ఏ భాష మాట్లాడుతారు?<br>2.భాష అనేది నిత్యం ఏమవుతూ ఉంటుంది?<br>3.భాషను ఏ నదితోపోల్చారు?<br>4.ఈ వచనంలో మాటలు ఎవరన్నారు?<br><br>ఇంటి పని:<br>* సమయం విలువైనది కదా. నివి నీ సమయాన్ని ఎలా సద్వినియోగ పరచుకుంటావో వ్రాయుము |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

## 7 వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| ౨ వ పీరియడ్ | వ్యక్తీకరణ-సృజనాత్మకత | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను.<br><br>**సామర్ధ్యాల సాధన – స్వీయరచన - లఘు ప్రశ్నలు**<br>1.ప్రశ్నల స్వరూప స్వభావాలపట్ల అవగాహన కల్పిస్తాను..<br>2.సమాధానాల ముఖ్యాంశాలను రాబట్టిస్తాను.<br>3.సమాధానాల్లోని అంశాలను క్రమంలో అమర్చుతాను .<br>4.పాఠం ఆధారంగా ప్రశ్నలను అడిగి తగిన జవాబులను మాట్లాడిస్తూ రాయిస్తాను.<br>5.ప్రశ్నలను తరగతి కృత్యంగా చర్చ జరిపిస్తాను.<br>6.లఘు ప్రశ్నలలోని సమాధానాలలోని కీలకాంశాలను,పదాలను నల్లబల్లపై రాయిస్తాను.<br>7.వ్యక్తిగతంగా సొంతశైలిలో జవాబులు రాయడాన్ని ప్రోత్సహిస్తాను.<br>8.దోషాలను సరిచేస్తాను.<br>9.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br><br> | 1.బిక్షగాడు మాయాకంబళిని ఎందుకు వద్దనుకున్నాడు?<br>2. ఆత్మానందుడు రాజుకు ఎందుకు రక్షాబంధనం కట్టాడు?<br>3.కాలువకొలను సదానంద గురించి రాయండి?<br><br>**ఇంటి పని:**<br>* చర్చించిన లఘుప్రశ్నలను ఇంటివద్ద నోటు పుస్తకంలో రాసి పఠనం చేయండి. |

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసన్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 10వ పీరియడ్ | వ్యక్తీకరణ-సృజనాత్మకత | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను<br>**సామార్థ్యాల సాధన – స్వీయరచన - వ్యాస ప్రశ్నలు**<br>1.ప్రశ్నల స్వరూప స్వభావాలపట్ల అవగాహన కల్పిస్తాను..<br>2.సమాధానాల ముఖ్యాంశాలను రాబట్టిస్తాను.<br>3.సమాధానాల్లోని అంశాలను క్రమంలో అమర్చుతాను .<br>4.పాఠం ఆధారంగా ప్రశ్నలను అడిగి తగిన జవాబులను మాట్లాడిస్తూ రాయిస్తాను.<br>5.ప్రశ్నలపై తరగతి కృత్యంగా చర్చ జరిపిస్తాను.<br>6.వ్యాస ప్రశ్నలలోని సమాధానాలలోని కీలకాంశాలను,పదాలను నల్లబల్లపై రాయిస్తాను.<br>7.వ్యక్తిగతంగా సొంతశైలిలో జవాబులు రాయడాన్ని ప్రోత్సహిస్తాను.<br>8.దోషాలను సరిచేస్తాను.<br>9.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను.<br>10. విద్యార్థుల ఊహాశక్తితో కథను రాయిస్తాను | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br><br>ఊహాశక్తితో కథను రాయండి<br>ఒక ఊళ్ళో కనకయ్య అనే ఒక రైతు ఉన్నాడు. అతనికి ఒకరోజు పొలంలో ఒక మణి దొరుకుతుంది. దానిని ఉపయోగించి అపారమైన ధనాన్ని పొందవచ్చు. నాటి నుండి పని చేయకుండా ధనాన్ని పొందుతూ విలాసాలకి అలవాటుపడి వ్యసనపరుడైనాడు. చివరకు ఆ మణి దొంగలపాలౌతుంది. ధనం బాగా వున్నప్పుడు పొందిన గర్వం వలన ఇప్పుడు అందరు శత్రువులుగా మారతారు. అటు పని మరలా చేసుకోలేక, ఇటు ఎవరు సహాయం చేయక చివరకు అధోగతిపాలౌతాడు. | 1. మాయాకంబళిని రాజు మొదట ఎందుకు కావాలనుకున్నాడు?తరువాత ఎందుకు తిరిగి ఇచ్చేశాడు?.<br>2.మాయాకంబళి కథ గురించి సొంతమాటల్లో రాయండి.<br>3.మీ ఊహాశక్తితో ఒక కథను రాయండి<br>**ఇంటి పని:**<br>* చర్చించిన వ్యాస ప్రశ్నలను ఇంటివద్ద నోటు పుస్తకంలో రాసి పఠనం చేయండి.<br>* మాయా కంబళి లాంటి కథను సేకరించి రాయండి.<br> |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

# 8 వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసన్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 11 వ పీరియడ్ | భాషాంశాలు | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను<br>**సామార్థ్యాల సాధన – భాషాంశాలు**<br>1.పదాలకు అర్థాలు రాయించి వాటితో సొంత వాక్యాలు రాయిస్తాను.<br>2.సమానార్థక పదాలను గుర్తించి రాయిస్తాను.<br>3.సొంత వాక్యాలకు జవాబులు రాయిస్తాను. .<br>4.ప్రకృతి – వికృతి పదాలను గుర్తింపజేస్తాను.<br>5.ప్రశ్నలపై తరగతి కృత్యంగా చర్చ జరిపిస్తాను.<br>6. పదాలను అర్థంచేసికున్న తీరును ప్రశ్నలడిగి వారియ అవగాహనను పరిశీలిస్తాను.<br>7.వ్యక్తిగతంగా సొంతశైలిలో జవాబులు రాయడాని కి ప్రోత్సహిస్తాను.<br>8.దోషాలను సరిచేస్తాను.<br>9.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | నల్ల బల్ల, నోటు పుస్తకం, పాఠ్యపుస్తకం<br>**అర్థాలు –సొంతవాక్యాలు**<br>1.పక్షులు యధేచ్ఛగా ఆకాశంలో తిరుగుతున్నాయి. యధేచ్ఛగా = స్వేచ్ఛగా<br>మనం స్వేచ్ఛగా మన భావాలను చెప్పాలి<br>**ప్రకృతి – వికృతి**<br>ఆశ్చర్యం – అచ్చెరువు<br>**పర్యాయ పదాలు**<br>1 రాజు కరవాలంతో యుద్ధం చేస్తాడు. ఆ ఖడ్గం శత్రువుల తలను ఖండిస్తుంది<br>జ) కరవాలం –ఖడ్గం<br>**సొంతవాక్యాలు**<br>ఏకాగ్రత : విద్యలో ఏకాగ్రత ముఖ్యం<br>**కచిక పదాలు**<br>1. నటులు చేసేది : నటన | **ఇంటి పని:**<br>*పదాలకు అర్థాలు రాసి సొంతవాక్యాలు రాయండి.<br>1.బియ్యం చౌక ధరకు అమ్ముతున్నారు.<br>..................................................<br>2.చెడ్డ పనులు ఎవరైనాచేస్తే అభ్యంతరం చెప్పాలి .<br>..................................................<br>3.చలివేసినప్పుడు గొంగళి కప్పుకుంటారు.<br>..................................................<br>*కింది ప్రకృతి –వికృతి పదాలను జతపరచండి.<br>1. ఆశ్చర్యం ( ) (అ) మొగము<br>2. రాత్రి ( ) (ఆ ) అచ్చెరువు<br>3. మొఖము ( ) (ఇ) రాతిరి<br>*కింది వాక్యాలలో సమానార్థక పదాలు గుర్తించండి<br>1.పర్వతాలు ఎత్తుగా ఉన్నాయి. ఆ శైలము మీద చెట్లు ఉన్నాయి. ఆ గిరులు మంచుతో కప్పబడి ఉన్నాయి<br>1.......2.......3........<br>ఎటునుండి చదివినా ఒకే పదం వచ్చే కచిక పదాలు (పదభ్రమణం)వాక్యాల ఆధారంగా రాయండి<br>1.శరీరాన్ని కప్పే వస్త్రానికి మరొక పేరు : వలువ<br>2.సముద్రపు ఆల్చిప్పలో వచ్చేది ; ముత్యము |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 12 వ పీరియడ్ | వ్యాకరణాంశాలు | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను<br><br>సామార్ధ్యాల సాధన . కర్త - ఉత్వసంధి-భాషాభాగాలు<br><br>1.కర్త గురించి వివరణ చేస్తాను.<br>2.పదాలు విడదీసి పూర్వ,పర పదాలను గుర్తింపజేస్తాను..<br>3.ఉత్వ సంధి పట్ల అవగాహన కల్పిస్తాను.<br>4.తరగతి చర్చ ద్వారా భాషాభాగాలపై అవగాహనను కల్పిస్తాను..<br>5.గ్రంధాలయంలో చదివిన 5 కథలను అందులోని నీటిని పట్టికలో రాయిస్తాను<br>6.కొన్ని ఉదాహరణల ద్వారా మూల్యాంకనం చేస్తాను.<br>7.దోషాలను సరిచేస్తాను.<br>8.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను. | నల్లబల్ల, మైండ్ మ్యాపింగ్<br><br>కర్త – వివరణ<br><br>క్రియకు ముందు భాగంలో ఎవరు? ఏది? అని ప్రశ్నిస్తేవచ్చే జవాబే క్రియ<br>ఉదా: 1. పోతన భాగవతాన్ని రచించాడు<br>భాగవతాన్ని రచించింది ఎవరు? – పోతన<br>ఉదా: 2. ఆవు పాలు ఇచ్చింది<br>పాలు ఇచ్చింది ఎవరు? – ఆవు<br><br>1.భద్రాచల రాముడతడు = రాముడు +అతడు<br>పూర్వపదం పరపదం<br>పూర్వపదం స్వరం (డు= డ్+ఉ )<br>ఉత్తరపదం స్వరం (అతడు)<br>*పూర్వపదం లోని హ్రాస్వ ఉకారమునకు , ఉత్తరపదం లో ఉండే అచ్చు పరమైతే సంధి నిత్యంగా జరుగుతుంది<br><br>*ఉత్తునకు అచ్చు పరమైనప్పుడు సంధి నిత్యము దీనినే 'ఉత్వసంధి' అంటారు | **ఇంటి పని:**<br>*కింది వాక్యాలలో కర్తను గుర్తించి రాయండి.<br>2. వినాయక చవితికి సెలవిచ్చారు<br>సెలవు + ఇచ్చారు<br>3. బడిగంటలు మ్రోగుచున్నవి<br>మ్రోగుచున్నవి =.........+.........<br>4.మనిషికి కొంచమైనా ధర్మగుణముండాలి<br>కొంచమైనా =............+...........<br>పాఠ్యాంశాములోని ఉకార సంధి పదాలను గుర్తించి రాయండి<br>నగరమంతా = నగరము+అంతా<br>1..............=............+............<br>2..............=.............+...........<br> |

<table>
<tr><th>పిరియడ్ సంఖ్య</th><th>బోధనాంశం</th><th>బోధనాభ్యసవ్యూహాలు - అనుభవాలు</th><th>సామాగ్రి</th><th>మూల్యాంకనం</th></tr>
<tr>
<td>13 వ పీరియడ్</td>
<td>వ్యాకరణాంశాలు</td>
<td><u>1. ఉపోద్ఘాతం- పలకరింపు</u><br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సరిచేస్తాను<br><u>సామార్ధ్యాల సాధన – భాషాంశాలు – భాషాభాగాలు – గ్రంథాలయ పఠనం</u><br>1.భాషాభాగాలను గురించి మరలా ఒకసారి సింహావలోకనం గావిస్తాను.<br>2.అపరిచిత గద్యభాగాన్ని చదివింపజేసి భాషాభాగాలను గుర్తింపజేస్తాను..<br>3. పాఠ్యాంశములోని భాషాభాగాలను గుర్తింపజేస్తాను..<br>4.తరగతి చర్చ ద్వారా అవగాహనను కల్పిస్తాను..<br>5.కొన్ని ఉదాహరణల ద్వారా మూల్యాంకనం చేస్తాను.<br>6.దోషాలను సరిచేస్తాను.<br>7.గ్రంథాలయంలోచదివిన కథలను అందులోని నీతిని పట్టిక రూపంలో రాయిస్తాను<br>8.వ్యక్తిగత మరియూ జట్టు కృత్యంగా నిర్వహిస్తాను.</td>
<td><u>అపరిచిత గద్యం</u><br><br><br>సంతోష్, శ్యామల జంతు ప్రదర్శనశాలకు వెళ్లారు. వారు అక్కడ క్రూర మృగాలైన సింహం, పులి, పొడవైన దంతాలు కలిగిన ఏనుగును చూశారు. శ్యామల సంతోషాన్ని ఆపుకోలేక అబ్బో! ఎంత పెద్ద జంతువులో! అని ఆశ్చర్య పోయింది. పచ్చని రామచిలుకలు, అందమైన నెమళ్ళను చూశారు. తరువాత అక్కడ ఉన్న దుకాణంలోకి వెళ్ళి తినుబండారాలు తిన్నారు. "ఓ.....సంతోష్ ఇటువైపు చూడు అవి ఎంత బాగున్నాయో!" అని కౌజుపిట్టలను శ్యామల, సంతోష్ కి చూపించింది. ప్రదర్శనశాలలో ఉన్న ఒక లేడి కాలికి గాయం కాగా దానిని చూసి సంతోష్ అయ్యయ్యో! లేడి కాలి నుండి రక్తం కారుతోందని సానుభూతిని వ్యక్తం చేశాడు.<br>1. నామవాచకం : ________<br>2. సర్వనామం : ________<br>3. క్రియ : ________<br>4. విశేషణం : ________<br>5. అవ్యయం : ________</td>
<td><u>ఇంటి పని</u><br>మాయాకంబళి పాఠంలోని భాషాభాగాలను ఐదింటిని గుర్తించి రాయండి<br>1................. 2................. 3.................<br>4.................. 5...............<br>.గ్రంథాలయంలోచదివిన కథలను అందులోని నీతిని పట్టిక రూపంలో రాయండి<br>
<table>
<tr><th>క్ర.సం</th><th>పుస్తకం/కథ పేరు</th><th>తెలుసుకున్న నీతి</th></tr>
<tr><td>1</td><td>పిల్లి తీర్పు</td><td>పోరు నష్టం - పొందు లాభం</td></tr>
<tr><td>2</td><td></td><td></td></tr>
<tr><td>3</td><td></td><td></td></tr>
<tr><td>4</td><td></td><td></td></tr>
<tr><td>5</td><td></td><td></td></tr>
</table>
<br>-prepared by N.పార్థ సారథి. S.A (TEL)<br>9866647047</td>
</tr>
</table>

# 9వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసన్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 14 వ పీరియడ్ | నీతి పద్యం | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>* ఇంటి పనిని పరిశీలించి దోషాలను సవరిస్తాను<br>**సామార్థ్యాల సాధన – నీతి పద్యం**<br>1. నీతి పద్యాన్ని పిల్లలచేత చదివింపజేసి వివరిస్తాను.<br>2.అందులోని విశేషాలను తెలియజేస్తాను..<br>3.పూర్తి తరగతి కృత్యంగా నిర్వహిస్తాను.<br>4. కీలకాంశాలను, పదాలను నల్లబల్లపై రాయిస్తాను.<br>5. సొంతశైలిలో కొన్ని వాక్యాలు రాయడాన్ని ప్రోత్సహిస్తాను.దోషాలను సరిచేస్తాను. | నల్లబల్ల<br>సర్వ తీర్థాభిగమనంబు సర్వవేద<br>సమధిగము సత్యంబుతో సరియుగావు<br>ఎఱుగు మెల్ల ధర్మంబుల కెందు పెద్ద<br>యండ్రు సత్యంబు ధర్మజ్ఞులైన మునులు<br>**భావం :** పుణ్య నదులలో స్నానం చేయడం, సమస్త వేదాలను చదవడం ఒక్క సత్యానికి సాటిరావు. అన్నీ ధర్మాలకంటే నిజం పలకడమే గొప్ప ధర్మమని మునులు చెప్తారు.<br>అశ్వమేధం వంటి యాగాలు రాజులకే సాధ్యం. పుణ్యక్షేత్రాలు చూడాలంటే ధనం కావాలి నిజం చెప్పడానికి ఎలాంటి ఖర్చు లేదు. దాని ఫలితం ఎంతో విలువైనది. సత్యవాక్కు ఎంతటి పుణ్యాన్ని కలిగిస్తుందో అబద్ధం అంతకంటే ఎక్కువ పాపాన్ని,నష్టాన్ని కలిగిస్తుంది. | **ఇంటి పని:**<br>మీకు నచ్చిన ఏదైనా ఒక నీతి పద్యాన్ని నేర్చుకుని చెప్పండి<br><br>-prepared by N.పార్థ సారథి. S.A (TEL)<br>9866647047 |

## 10 వ సోపానం

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనాభ్యసనవ్యూహాలు - అనుభవాలు | సామాగ్రి | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| 15 వ పీరియడ్ | నేనివి చేయగలనా? | **1. ఉపోద్ఘాతం- పలకరింపు**<br>* పిల్లలను ఆప్యాయంగా పలకరిస్తాను<br>* పునశ్చరణ – ముందురోజు నిర్వహించిన అంశాలను పునశ్చరణ చేస్తాను.<br>*పాఠ్యాంశాన్నిఅవసరాన్ని బట్టి మరలా సింహావలోకనం గావిస్తాను. మీకు తెలుసా?అనే అంశములోని పదాలను వివరిస్తాను.<br>నేనివి చేయగలనా? – విద్యార్థి స్వీయ మూల్యాంకనం – పరిశీలన<br>1.ఈ శీర్షిక ద్వారా నాలుగు ప్రశ్నలకు సమాధానాలు గుర్తింపజేస్తాను.<br>2. గుర్తించని విద్యార్థులు ఎంతమంది ఉన్నారో తెలుసుకుంటాను.<br>3. 20% కంటే ఎక్కువమంది వెనుకబడి ఉంటే బోధనతో పునర్బలనం చేయిస్తాను.<br>4. తక్కువ ఉంటే సలహాలు, సూచనలతో ప్రోత్సహిస్తాను. | పాఠ్యపుస్తకం |  |

-prepared by N.పార్థ సారథి. S.A (TEL) 9866647047

*** పాఠశాల నిర్వహణ, వ్యక్తిగత సెలవులను అనుసరించి పాఠ్యప్రణాళికలో మార్పులు-చేర్పులూ చేసుకోవలెను.*

*** ఉపాధ్యాయుని,విద్యార్థుల, ప్రధానోపాధ్యాయుని ప్రతిస్పందనలను తప్పనిసరిగా రికార్డు చేయవలెను.*

www.akshararchana.com